# INCE కోపరేటివ్ సొసైటి సర్క్యులర్ నెం. 05/2024-25

# వరద బాధితుల సహాయార్థం
# ఏపిసిఎం సహాయ నిధికి రూ. 1,00,000/- లు విరాళం!

## 2024-25 ప్రథమార్ధ ప్రతినిధుల మహాజన సభను జయప్రదం చేయండి!



**గౌరవ సభ్యులారా !**

మన ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన వరదలు కారణంగా విజయవాడ నగర పరిసర ప్రాంతాలు రోజులు తరబడి జలదిగ్బంధనంలో మునిగిపోయాయి. వేల కుటుంబాలు, లక్షల మంది ప్రజలు కట్టు బట్టలతో మిగిలి, సర్వాన్ని కోల్పోయి తీవ్రంగా నష్టపోయారు. లక్షల ఎకరాలలోని పంట నీట మునిగి అన్నదాతలకు అపార నష్టం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు పిలుపు మేరకు అనేకమంది బూరి విరాళాలతో ఆదుకుంటున్నారు. మన సొసైటీ నుండి కూడా చీఫ్ మినిస్టర్స్ రిలీఫ్ ఫండ్ కు ఆర్థిక సహాయం అందించాలని పాలకవర్గం నిర్ణయించింది. అందులో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి 1,00,000/- రూపాయలు విరాళం గౌరవ Radm M Murali Mohan Raju, NM, CSO (P&A), HQENC గారి ద్వారా 10 సెప్టెంబర్ 2024న పంపించడం జరిగిందని సభ్యులకు తెలియజేస్తున్నాము.

ఈ సహాయ కార్యక్రమంలో పాల్గొని సహకరించిన గౌరవ Radm M Murali Mohan Raju, NM, CSO(P&A), HQENC మరియు SO (L&D) గారికి సొసైటి పాలకవర్గం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. దేశంలో విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు మన సొసైటి తరతమ బేధాలు లేకుండా గత 32 సంవత్సరాలగా ఆర్థిక సహకారం అందిస్తున్న విషయాన్ని సభ్యులు దృష్టికి తెస్తున్నాము.

మన సొసైటి 2024-25 సంవత్సరపు ప్రథమార్ధ ప్రతినిధుల మహాజన సభను తేది 24-09-2024న (మంగళవారం) సాయంత్రం 6 : 00 గంటలకు కళామేఘ కమ్యూనిటి హాల్(ఏసి), మేఘాద్రిపేట కోలని, విశాఖపట్టణంలో జరుపుటకు పాలకవర్గం నిర్ణయించింది. దీనికి ప్రతినిధులందరూ హాజరు కావాలని కోరుచున్నాము.

**<u>ఎజెండా :</u> 1) సంతాప తీర్మానం, 2) కార్యదర్శి నివేదిక, 3) 2023-24 ఆర్థిక సంవత్సరపు ఆడిట్ రిపోర్టును, వాస్తవంగా అయిన ఖర్చులను ఆమోదించుట, 4) 2023-24 సంవత్సరపు లాభాలు పంపిణీ, 5) విద్యా ప్రోత్సాహకాలు**
**6) బకాయిదారుల పై చర్యలు, 7) అధ్యక్షుని అనుమతితో ఇతరములు.**

మహాజన సభ నివేదికను సభ్యులందరకూ వారి యొక్క సెంటర్లు/సంస్థలలో అందజేయడం జరుగుతుంది. నివేదికను పరిశీలించి ఏమైనా సలహాలు, సూచనలు ఉన్న యెడల తేది 23-09-2024లోగా సొసైటి కార్యాలయానికి వ్రాతపూర్వకంగా గాని సొసైటి ఇమెయిల్ Incecs@gmail.com ద్వారా గాని తెలియజేసినచో వారికి మహాజన సభలో వివరణ ఇవ్వడం జరుగుతుంది.

మన సొసైటీ సభ్యులు ఇప్పటికే చాలా మంది వారు బదిలీ అయిన సెంటర్, డిపార్టుమెంటు మరియు యూనిట్లకు వారి వివరాలను మార్చుకోవడం జరిగినది. ఇంకా సభ్యులు ఎవరైనా మార్చుకోవలసి ఉంటే తేది 13-09-2024 లోపు సొసైటీకి తెలియపరచి మార్పు చేసుకోవలసినదిగా విజ్ఞప్తి.

**అభినందనలతో..**

**పాలకవర్గం తరపున**
**యడ్ల అంజని రాజేష్, కార్యదర్శి**
**ఐఎన్‌సిఇ కోపరేటివ్ సొసైటి.**

**విశాఖపట్నం**
**తేది 10-09-2024**

# INCE Cooperative Society Circular No. 05/2024-25

# DONATION OF RS 1,00,000/- TO APCM RELIEF FUND TO EXTEND ASSISTANCE TO FLOOD VICTIMS!

# MAKE SUCCESS THE 2024-25 1ST BI-ANNUAL REPRESENTATIVE GENERAL BODY MEETING!

**Honourable members!**



Due to the floods that occurred in our Andhra Pradesh, the surrounding areas of Vijayawada city were submerged in water blockade for days. Thousands of families and lakhs of people were left with no clothes and lost everything. Lakhs of acres of crops were submerged in water and there was a huge loss to the farmers. As per the call of the Honorable Chief Minister, many people are helping with generous donations. The Board of management has decided to provide financial assistance to the Chief Minister's Relief Fund from our Society.This is to inform the members that Rs.1,00,000/- was sent to to the Chief Minister's Fund by Hon'ble Radm M Murali Mohan Raju, NM, CSO (P&A), HQENC on 10th September 2024.

On behalf of the Society Board of management we would like to express our special thanks to Hon’ble Radm M Murali Mohan Raju, NM, CSO(P&A), HQENC and SO(L&D) who participated in this programme. We are bringing to the attention of the members of our society who have provided financial support for the last 32 years without any discrimination when disaster situations arise in the country.

The Board of Management has decided to hold the first BI- Annual Representative General Body meeting of our society for the year 2024-25 on 24-09-2024 (Tuesday) at 6:00 PM at Kalamegha Community Hall(AC), Meghadripeta colony, Visakhapatnam. We appeal to all delegates to attend the meeting.

**Agenda: 1) Resolution of condolence 2) Report of the Secretary 3) To approve the audit report and actual expenditure for the financial year 2023-24. 4) Distribution of profits for the year 2023-24 5) Educational incentives 6) Actions on defaulters 7) Others with the permission of the President.**

The report of the General Body will be distributed to all the members at their centres/ Departments and units. After examining the report, if there are any suggestions and queries that may be brought to our notice on or before 23-09-2024 in writing to the office of the society or through the society's email incecs@gmail.com, which will be explained in the General Body.

Many members of our society have already submitted the details of their new center, and department due to transfer. If there are any other members, it is requested to inform the society before 13-09-2024 to amend.

**With Regards.**

**On behalf of the Board of Management**
**Y A Rajesh, Secretary**
**INCE Co-operative Society.**

**Visakhapatnam**
**Date : 10-09-2024**